లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, డిసెంబర్ 12 : ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. క్రిమినల్, సివిల్ తగదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన, వైవాహిక జీవితానికి సంబంధించి కేసులు ఉన్న వారు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్‌బౌన్స్ కేసులు ఉన్న కక్షిదారులు లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉందన్నారు. ఇటువంటి కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని, జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీసీ కోరారు. కేసులు రాజీపడేవారు స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.

సీపీని కలిసిన హోంగార్డు ఏసీపీ నాగయ్య

వరంగల్ పోలీసు కమిషనరేట్ హోంగార్డ్స్ విభాగం ఏసీపీగా నియమితులైన నాగయ్య మర్యాదపూర్వకంగా సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిశారు. హనుమకొండలోని కార్యాలయంలో ఏసీపీ నాగయ్య సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నిరవధిక సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

హనుమకొండ, డిసెంబర్ 12 : బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కొనసాగుతున్నది. సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొంటున్నట్లు హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండీ షఫీ, దొనికెల శ్రీధర్‌గౌడ్ తెలిపారు. సుమారు 800లకు పైగా 9 విభాగాల ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని చెప్పారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంప్లెక్స్ పాఠశాలలు, ఎంఆర్సీలలో పనులు నిలిచిపోయాయని, 23 కేజీబీవీల్లో బోధన నిలిపివేస్తామని హెచ్చరించారు. అధికారంలోకి రాక ముందు సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రేగుల సహదేవ్, యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్ రాజు, ప్రధాన కార్యదర్శి పెండెం రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాగృతి రాష్ట్ర నేత అశోక్, నాయకులు

ఎమ్మెల్సీ కవితకు వెంటనే క్షమాపణ చెప్పాలి

శాయంపేట, డిసెంబర్ 12 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని భారత జాగృతి యువత రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్ డిమాండ్ చేశారు. గురువారం శాయంపేటలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితను అసభ్య పదజాలంతో కించపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ ఎమ్మెల్యేల మానసిక స్థితి బాగాలేదని మెడికల్ కిట్టు, ఫినాయిల్‌ను వారి నోరు శుభ్రం చేసుకోవడానికి పంపించానన్నారు. ఎమ్మెల్యేలుగా ఉండి దిగజారి మాట్లాడడం మానుకోవాలన్నారు. మళ్లీ ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. నకిర్త రాజు, పూజారి నాగరాజ్, పల్లెర్ల అనిల్, రవి పాల్గొన్నారు.

కేయూ ఎంసీఏ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 12 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 19వ తేదీ నుంచి జరగాల్సిన ఎంసీఏ మూడో సెమిస్టర్ థియరీ పరీక్షలు వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్ తెలిపారు. గ్రూప్-2, యూజీసీ-నెట్, ఆర్‌ఆర్‌బీ పరీక్షలు ఉన్నందున పరీక్షలు వాయిదా వేసినట్లు, తిరిగి పరీక్షల షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలి

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలి
- 14న గురుకుల హాస్టళ్లలో ప్రత్యేక కార్యక్రమం
- కలెక్టర్ ప్రావీణ్య

కలెక్టరేట్‌లో అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, డిసెంబర్ 12 : పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. డైట్ చార్జీల పెంపు, నూతన డైట్‌పై ఈ నెల 14న జిల్లాలోని అన్ని గురుకుల హాస్టళ్లలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో గురుకుల హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందని తెలిపారు. 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలు తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్‌లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యాసంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేశ్, డీఈవో వాసంతి పాల్గొన్నారు.

భూముల సర్వేపై సమీక్ష..

ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్, పట్టా భూముల సర్వేపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో సర్వే ఎంతవరకు వచ్చిందని సర్వే, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో లావణ్య, కుడా పీవో అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నంబర్..

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు, ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ 1800425115 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ ఈ నెల 16వ తేదీ నుంచి అన్ని పని దినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేస్తుందన్నారు.

ముగ్గురు ఎస్సైల బదిలీ

సుబేదారి, డిసెంబర్ 12 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ గురువారం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ మహిళా పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న వీ గోవర్ధన్ నల్లబెల్లికి, ఆత్మకూరులో పనిచేస్తున్న జే పరమేశ్వర్ శాయంపేటకు, అక్కడ పని చేస్తున్న సీహెచ్ ప్రమోద్‌కుమార్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు.

మహ్మద్ సాఫియాకు డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 12 : హైదరాబాద్ రంగారెడ్డిలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి మహ్మద్ సాఫియాకు మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో డాక్టరేట్ పొందారు. 'ఎస్టిమేషన్ ఆఫ్ ఫుడ్ గ్రెయిన్స్ ఇన్ కోల్డ్ స్టోరేజీ ఫెసిలిటీస్ ఇన్ నార్తర్న్ తెలంగాణ యూజింగ్ మీటా-హ్యూరిస్టిక్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్' అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ గోపీనాథ్ సమక్షంలో ఆమె పీహెచ్‌డీ పూర్తి చేశారు. సోఫియాను చాన్స్‌లర్ సీహెచ్ పురుషోత్తంరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్‌రెడ్డి అభినందించారు.

ఊరుగొండలో యువతి అదృశ్యం

స్రవంతి(ఫైల్)

దామెర, డిసెంబర్ 12 : మండలంలోని ఊరుగొండలో యువతి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై కొంక అశోక్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కన్నెబోయిన స్రవంతి (23) నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నది. ఈ నెల 11వ తేదీన కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు స్రవంతి కోసం చుట్టుపక్కల వారితో పాటు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. గురువారం స్రవంతి తండ్రి కన్నెబోయిన రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

జిల్లా విద్యార్థులకు క్విజ్‌లో తృతీయ బహుమతి

వరంగల్, డిసెంబర్ 12 : హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కేరళలో నిర్వహించిన రీజినల్ స్థాయి క్విజ్ పోటీల్లో జిల్లా విద్యార్థులు తృతీయ బహుమతి పొందారు. జిల్లాకు చెందిన విధాత్రి, కరీముల్లా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. తృతీయ బహుమతిగా రూ.20 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గెలుపొందిన విద్యార్థులు, తోడ్పాటునందించిన మేనేజర్ స్వప్నమాధురి, దిశా సిబ్బందిని డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్మోహన్‌రావు అభినందించారు.

మహిళకు కుట్టుమిషన్ అందజేస్తున్న రెడ్‌క్రాస్ పాలకవర్గం

కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు

హనుమకొండ, డిసెంబర్ 12 : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇస్తున్న కుట్టు శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది మహిళలకు గురువారం రెడ్‌క్రాస్‌లో సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారి నుంచి డ్రా ద్వారా ముగ్గురికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. మహిళలు ఎవరైనా కుట్టు శిక్షణ పొందాలనుకుంటే రెడ్‌క్రాస్‌లో సంప్రదించొచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు జయశ్రీ, పుల్లూరి వేణుగోపాల్, టైలరింగ్ టీచర్ కంకణాల విజయ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 12 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనులు నేపథ్యంలో కేయూసీ సబ్‌స్టేషన్ పరిధిలోని టీబీ హాస్పిటల్ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి 12.30గంటల వరకు కేయూ పోలీస్‌స్టేషన్, పలివేల్పుల, సీఆర్‌పీఎఫ్ క్యాంపు, టీబీ ఆస్పత్రి, కనుకయ్య హోటల్, మహాత్మానగర్, విజయగణపతి నగర్, వినాయక టెంపుల్ ఏరియా, శాయంపేట సబ్ స్టేషన్ పరిధిలోని నేచర్ క్యూర్ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు టెంపుల్ ట్రీ విల్లాస్ ఏరియాలో విద్యుత్ నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటి మోడల్ నిర్మాణం

దామెర, డిసెంబర్ 12 : మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి మోడల్‌ను నిర్మించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి బాలరాజు గురువారం తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ కార్యాలయం కోసం భూమి పూజ చేసిన స్థలానికి పక్కనే ఈ ఇందిరమ్మ మోడల్ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే పనులను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

యాదవ విద్యావంతుల వేదిక కన్వీనర్‌గా కోటేశ్వర్

కోటేశ్వర్ యాదవ్

హనుమకొండ, డిసెంబర్ 12 : యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్‌గా దాసరి కోటేశ్వర్ యాదవ్, కో కన్వీనర్‌గా పోతరవేన రాజయ్య యాదవ్ నియమితులయ్యారు. గురువారం కేంద్ర కార్యాలయంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ నియామక పత్రాలను అందజేశారు. తమపై పూర్తి నమ్మకంతో ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు, సహకరించిన రాష్ట్ర కార్యదర్శి పాక కుమారస్వామికి వారు ధన్యవాదాలు తెలిపారు.

15న జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 12 : జూనియర్ బాలబాలికల కబడ్డీ జోన్ టోర్నమెంట్ అండ్ సెలక్షన్స్ ఈ నెల 15న ఉదయం 8 గంటలకు పరకాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, సెక్రటరీ ఆకుల సారంగపాణి, పరకాల జోన్ సెక్రటరీ పసుల రమేశ్ తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు బాలురు 70 కిలోలు, బాలికలు 65 కిలోల బరువు, 20 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జనగామ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

ముందస్తుగా వేతనాలు చెల్లించాలి

వరంగల్, డిసెంబర్ 12 : క్రిస్మస్ పండుగ నేపథ్యంలో పారిశుధ్య కార్మికులకు ముందస్తుగా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ కార్మిక సంఘం నేతలు సీఎంహెచ్‌వో రాజారెడ్డిని కోరుతూ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ నెల 20వ తేదీన వేతనాలు ఇవ్వాలని కోరారు. యూనియన్ నాయకులు ఉప్పలయ్య, సింగారపు బాబు, జన్ను ప్రకాశ్, జీవన్, బాబు, సందెల భిక్షపతి, పిండి రవి, కొమ్ము దాసు, విష్ణు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ సీఆర్పీఎఫ్ జవాన్ మృతి

హర్పిందర్‌సింగ్ (ఫైల్)

కాజీపేట, డిసెంబర్ 12 : కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారిపడిన సీఆర్పీఎఫ్ జవాన్ దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కాజీపేట జీఆర్పీ హెచ్‌సీ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ రాష్ట్రానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ హర్పిందర్ సింగ్ (50) సత్యనారాయణపురం చెర్ల, భద్రాది కొత్తగూడెంలో విధులు నిర్వర్తిస్తున్నారు. సెలవులపై పంజాబ్‌కు వెళ్తుండగా ఈ నెల 11వ తేదీన సాయంత్రం కాజీపేట రైల్వే స్టేషన్ క్రూ ల్యాబీ సమీపంలో రైల్లో నుంచి పడిపోయాడు. ఈ ఘటనలో ఆయనకు రెండు కాళ్లు విరిగిపోగా, రైల్వే కార్మికులు, ప్రయాణికులు 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబానికి సమాచారం అందించామన్నారు. అతడికి భార్య, కూతురు ఉన్నారన్నారు. పంచనామా చేసి మృతదేహాన్ని సీఆర్పీఎఫ్ అధికారులకు అప్పగించామని వివరించారు.

ప్రథమస్థానంలో నిలిచిన జట్టుకు బహుమతి అందిస్తున్న ప్రిన్సిపాల్ కోటేశ్

జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు బాలికల ఎంపిక

శాయంపేట, డిసెంబర్ 12 : సీఎం కప్ క్రీడల్లో మండలంలోని నేరేడుపల్లి గ్రామ బాలికలు జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. 11,12వ తేదీల్లో మండల స్థాయి పోటీలు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఖోఖోలో నేరేడుపల్లి జట్టు ప్రథమ స్థానం సాధించింది. వీరిలో ఎండీ సమీన, షమీమా, సహాన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రథమ స్థాయిలో నిలిచిన నేరేడుపల్లి జట్టుకు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కందగట్ల కోటేశ్ బహుమతి అందజేశారు. జిల్లా పోటీలకుకు ఎంపికైన బాలికలను జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అల్లం మాధవి, ఫిజికల్ డైరెక్టర్ తరంగిణి అభినందించారు.

కలపను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

శాయంపేట, డిసెంబర్ 12 : కలపను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసులు, ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ జిల్లా బాధ్యుడు మారెపల్లి సునీల్ గురువారం తెలిపారు. పరకాలకు చెందిన ట్రాక్టర్ మండలంలోని పత్తిపాక నుంచి శాయంపేట మీదుగా కలపతో వెళ్తుండగా బుధవారం రాత్రి పట్టుకున్నట్లు ఆయన చెప్పారు. వెంటనే శాయంపేట పోలీసులు, జిల్లా అటవీశాఖ అధికారి లావణ్యకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. పోలీసులు కలప ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం అటవీశాఖ డిప్యూటీ రేంజర్ మైసయ్య, సిబ్బందితో వచ్చి స్టేషన్‌లో ఉన్న ట్రాక్టర్‌ను అటవీశాఖ ఆఫీసుకు తరలించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం

హసన్‌పర్తి, డిసెంబర్ 12 : మండలంలోని పెంబర్తిలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ఈ సర్వేను ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, హౌసింగ్ డీఈ సిద్ధార్థ నాయక్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు జోరిక పూల, తాళ్లపల్లి రమాదేవి, తాళ్లపల్లి రమేశ్, గోపాల్, సునీల్, సుధాకర్, కన్వీనర్ హేమలత, ఎంపీవో కరుణాకర్‌రెడ్డి, కారోబార్ సదానందం పాల్గొన్నారు.

ముస్లిం సబ్‌ప్లాన్ అమలు చేయాలి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 12 : ముస్లిం జీవన స్థితిగతులను పరిశీలించి సబ్‌ప్లాన్‌కు సంబంధించి బడ్జెట్ కేటాయించి వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు నయీమొద్దీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనా మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించలేదని, ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీల్లో ముగ్గురికి స్థానం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లలో ముస్లింలకు స్థానం కల్పించాలని కోరారు.

'నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 12 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేతకాని కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నేతకానీలకు పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నేతకాని ఆత్మగౌరవ భవనం నిర్మించాలని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. త్వరలో హైదరాబాద్‌లో నేతకాని సింహగర్జన సభ నిర్వహించనున్నట్లు, కులస్తులందరూ సహకరించాలని త్వరలోనే హనుమకొండ జిల్లా నేతకాని కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. నేతకాని సమాజానికి 2 ఎమ్మెల్సీ సీట్లు, ఒక రాజ్యసభ ఎంపీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నర్సయ్య, ఉపాధ్యక్షుడు కామెర ప్రకాశ్, యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజు, కార్యదర్శి డీఎస్ నేత, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి బండారి చేరాలు, స్టేట్ యువజన వైస్ ప్రెసిడెంట్ బండారి సురేశ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జనగాం సారయ్య, యూత్ సభ్యులు గోదెర రాజేశ్, గొల్లె సుమన్, దుర్గం సుమన్, అన్వేశ్, జనగాం పవన్ కల్యాణ్, బండారి చరణ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జిల్లా నాయకుడు కుమ్మరి సంతోష్ పాల్గొన్నారు.

108 అంబులెన్సు ప్రారంభం

నడికూడ, డిసెంబర్ 12 : మండల కేంద్రంలో 108 అంబులెన్సు సర్వీసును గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. త్వరలో మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. తదనంతరం రాయపర్తి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌కు భూమి పూజ చేశారు. డీహెచ్ఎంవో అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ లలితాదేవి, ఆర్డీవో నారాయణ, 108 ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్, ఏంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి సీపీ ప్రత్యేక పూజలు

కాజీపేట, డిసెంబర్ 12 : కాజీపేట పట్టణం 47వ డివిజన్ బాలాజీనగర్‌లో జరిగిన అయ్యప్పస్వామి మహా పడిపూజకు గురువారం రాత్రి సీపీ అంబర్ కిశోర్ ఝా హాజరయ్యారు. సీపీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పద్దెనిమిది మెట్ల పూజలు చేసి, పడి వెలిగించారు. కార్యక్రమంలో గురుస్వాములు బుర్ర జనార్దన్ గౌడ్, పిల్లలమర్రి కుమారస్వామి గౌడ్, సంపత్, దశరథం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338978-All

CHANGE OF NAME

★I, MEER YAKUB PASHA R/o. 11-23-1359/A, L.B. Nagar, Warangal hereby changed the name of my minor daughter from BUSHRA MEER YAKUB TO BUSHRA. Hence forth, she will be known as BUSHRA D/o MEER YAKUB PASHA.

NTW-17398

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పరిశుభ్రత పాటించాలి

దామెర, డిసెంబర్ 12 : మండల కేంద్రం సమీపంలోని గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను అదనపు డీఎంహెచ్‌వో మదన్‌మోహన్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఎటువంటి వ్యాధులు వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, డాక్టర్లు మంజుల, ప్రమోద్, ఏఎన్ఎం ఉమారాణి, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఆశ వర్కర్లు సుజాత, శైలజ, కవిత పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

సుబేదారి, డిసెంబర్ 12 : సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రకాశ్‌రెడ్డిపేటలో రూ.23,540 విలువైన గుట్కా ప్యాకెట్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశ్‌రెడ్డిపేటలో రాజేశ్వర కిరాణా షాప్‌లో రఘు గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు సభ్యుడిగా చంద్రప్రకాశ్

శాయంపేట, డిసెంబర్ 12 : శాయంపేటకు చెందిన బాసాని చంద్రప్రకాశ్ తెలం